# పనిలేని న్యాయవాది

సీతారామ చంద్రరావుగారు

(కల్పిత చరిత్ర)

అటులనని నన్ను నేను పత్యేక భాషలలో ఒకరి గురించి చెప్పుకొనుట మహా పాపమని తెలిసెదను. ఒకవేళ ఎవరయిన నన్నా శ్రేణి కీడ్చ పూనిన యెడల నేను వారిపై మానష్టపు టభియోగము తెచ్చినా పని లేని దశకు కొన్ని నాళ్లదాక నైన దూరముగ నుండు నాజ్ఞ నిచ్చెదను. న్యాయస్థానమందో, వేళ దొరికిన దేని న్యాయాధిపతి మహాశయు లందఱు కృపాన్వితులను సమయ ప్రాప్తి యగునేని — ప్రాత ఫలక వ్యాపారమున నాతో ప్రసంగించు సమయమే వచ్చునేని దగద్ధగాయమానమగు నా క్రొత్త దినపుస్తకము పుటలను నాలుగైదు సాక్షులైనను తెత్తును. మఱియు వేయిరెట్లు ప్రత్యుత్తర మీయను అగును గాక! నా పనితనము నతో నరక నా పొత్తి వీటిని అద్వితీయకము వన్నది. 'యూరోప వచోరీ — పేరెన్నే దగాబాజీ' అని దాని నిజమైన అర్థ మేదియో కాని నాకు నా అనుభవమున పొడకట్టిన అర్థ మేమనగ న్యాయవాద వృత్తి యందున్న వారికి మిత్రునితోనైన నబద్ధమాడినది శోభలేదని — నేనా మున్ముందే గణపతముగా బెట్టుకొనియెద. కాని నేనిప్పట్టిన అసత్యమాడుటకు వీలులేదు ఏమన — మీరు మిత్రులు మీ వలన నెలనెల డబ్బు నిమ్మినను నాకు లేదు ఇక అబద్ధమాడినచో మీరును చెయిదాటి పోయెదరు, మీకెన్నడు కాని న్యాయవాదితో పని కలుగదని నా నమ్మకము ఇందు కేమి కారణము — ఈ కారణముననే .. మీ యొక్కటనైనను సత్యమాడి గర్హణమగు నా శ్రేయము నెలకొల పొందింపరాదు.

ఏ. బి. ప్రారంభించిననాడే నాకొక యుద్దేశ్యము కలిగినది. ఏ. బి. నుండి ప్రారంభించిన ఆంగ్లేయుపాధ్యాయుడు బి ఏ వరకు చెప్పి 'ఇతిశ్రీ' చెప్పగలయెడనను అభిప్రాయానుసార మీ పరమపదమును పొందునప్పుటికి నా ఆస్తి నెలుబడియగు వర్తకము కమ్మెదను. కావున నేను ప్రారంభ కార్యోగము కొలకు వృద్ధుడనుగా పరిగణింపబడవలసిన వాడనైతిని అయినను ధన్వంతరి మహాశయులు రచించిన రసాయన ద్వారా నన్ను యవ్వనవానిగా నొనరించెదనని నమ్మకముగలదు కాని, చిన్నతనమునందే నా మనస్సులో స్వతంత్రతా భావము నిండియున్నది ఉద్యోగము లభింపదని దశను దేశసేవార్థ మిక్కడ దత్తాపరమని తలచితిని. దేశ సేవార్థము కేవల భావ చక్రములలో నడుపజాలదు; దానికొరకు రజిత మహా రజిత చక్రములతో గాని నడువదు అవి యుద్యోగికి గాక కూలి గానా? బహుమతమున న్యాయవాది గా నుండుటకు స్వీకరించితిని. ధనార్జనముతో పాటు దేశసేవయు లభించును పేరు ప్రతిష్ఠలను పడయవచ్చును. ఇప్పుడే 'భారత న్యాయవాది'' అను పత్రిక న్యాయవాదుల పేరులను ప్రకటించుచున్నవి. నేనంతట స్వస్థాన పాతశాలలో నొకదానియందు తాత్కాలికముగా నైనను, ధ్రువముగా నుద్యోగము పార్జించితిని అటులనే నైయాయిక కళాశాలకు నైయాయికోపన్యాసకులను వినుట కారంభించితిని. అనగ నుపన్యాస సమయములను వినుటకాదు; సాక్షాత్కరించుట మాత్రమే యుండు నేను న్యాయవాదిని గలవాడను కావున నేను నైయాయిక కళాశాలలోని నా సాక్షాత్కారమొక న్యాయవాదిద్వార పూర్తి చేయించ దొడంగితిని ఎప్పుడైన నా న్యాయవాదికి పనిబడియుండ కలిసిపోవలెనని నమ్ముచు; అపుడు నేనాతని కీయవలె ప్రశంసమునకు మారాతని న్యాయవాదినై వెదలి ఆ ని సాక్షాత్కారమును వ్రాయించినతును ,,పగలు రేయు పాట్లు: రాత్రి నాలుగు పాట్లు'' అనిన మాట జ్ఞాపకమునకు వచ్చినది మురళ ముఖమువలె న్యాయచర్య పెరిగి పెరిగి పోజొచ్చెను. హనుమంతుని

తలె లఘురూపము గ్రహించుటకు దాని అంతము గోచరించునట్లు లేకుండెను. మా న్యాయాచార్యులకు "లఘుత" అను మాట తన గురుత్వమునకు లఘుత్వమని దోపజొచ్చెను.

నా న్యాయాచార్యుడును ప్రతినిధిత్వమును గురించి మిక్కిలి శ్రద్ధాళువు. కావున నేనా కేలాటి శ్రమయు లేకుండ నొక సంవత్సరపు సాక్షాత్కారము పూర్తి చేయబడినది. పరీక్ష రుసుము పంపబడినది. కాని అభాగ్యవశమున పరీక్ష ప్రతినిధి వశమున న్యాయవాదివలన జరుపబడినదిగా కనబడలేదు. ఈనాడు దేశ కార్యములన్నియు ప్రతినిధుల ద్వార, వకీళ్లద్వారా జరుపబడుచుండ నీ పరీక్షలేల ప్రతినిధుల ద్వార జరుపవచ్చునను చట్టము స్వీకరింపలేదో తెలియదు. అంతగ నయితే ఈ రీతి ప్రతినిధుల ద్వార పరీక్ష జరిపించుటకు గల్గిన రుసుము అధికపరచుకొనినచో సరిపోవుచుండెడి. నా అభిప్రాయము ప్రపంచాభిప్రాయమును మార్పజాలకుండెను. అగుగాక. పరీక్షకాలము సన్నద్ధుడ గావలసి యున్నది. అందుకు మూడు నెలల సెలవు గైకొంటిని. కాని సంవత్సర కాలములో ముగియవలసిన పని మూడు నెలలలో నెట్లు ముగియగలదు. అందులో నావంటి ఆలస్యభక్తుల వలన? "అసువు లెంతవరకుండునో ఆశ యంతవరకుండు"నని సామెత. ఒక ఆరామమునందు కూర్చుండి మెల్లన పుస్తక మననమును ప్రారంభించితిని. కాని చదువుటకు కూర్చుండగనే పరీక్షా దినములను లెక్కింప బుద్ధి కలుగును.

పరీక్ష నిచ్చుటకు పట్టణమునకు వెళ్లితిని. పరీక్షయందుత్తీర్ణుడను కాకపోయినను పట్టణమును చూచుట కవకాశించెనని యుత్సాహముగనే యుండెను. అదియేగాక ఒకవేళ పరీక్ష పడిపోయినను రెండవయేట కూర్చుండెదగాని ఈయేటితో నా యీ యుపన్యాసములు వినుటకు విధిగా వెళ్లు పని తప్పెనని మాత్ర మతిగా సంతసముగ నుండెను.

శకునము బెట్టుచు పరీక్షాభవనమునకు వెళ్లితిని. కొద్దియో గొప్పయో దేవతల నామములు సైతము జ్ఞాపకమునకు వచ్చెను. మొదటి దివసము పరీక్షాపత్ర మతి సుగమముగా నుండెను. దేవతానామ స్మరణ మహాత్మ్యమని తలచితిని. మఱియొక దివస మటులనే గడచిపోయినది. కాని మేక తనపిల్ల నెంతకాలము రక్షించును? మూడవ దివసమున కొంప మునిగిపోయెను! పరీక్షాపత్రము కఠినమై యుండెను. అయినను, ఆశాపాశము నుండి విముక్తుడను కాలేను. పరీక్షకుల దయాశీలతను గురించిన ఆశ యెల్లపుడు నా కుండియేయుండెను. స్వార్థపరుడనగు నా మనస్సున "పరీక్షకులు పరీక్షాపత్రములలో సగము పత్రములదీసి యొకచో నుంచెదరు తక్కిన సగ మొకచో నుంచెదరు. ఒక సగము పత్రములపై "కృతార్థత" అనియును, తక్కిన సగముపై "అకృతార్థత" అని వ్రాసెదరని యూహ పొడముచుండెను. నా యుత్తర పత్రములు నా మొదటి సగములో నుండకూడదా, అనియు, అట్లయిన నేను కృతార్థుడ నగుదునని యు ఆశ యుండెను. పరీక్ష ముగిసెను. పరీక్షాఫలితాంశము ప్రకటింపబడియెను. "ఏడ్చుచు పోయినవాడు చావువార్త దెచ్చు" నని ప్రతీతి.

పాతకాలమందలి యుద్యోగమైతే వీడిపోలేదు. ఇక భయమేమి? మఱియొక సంవత్సర మిటులనే మూడు మాసములు సెలవుగొని ప్రయత్నించితిని. గడచిన సంవత్సరమునందలి అనుభవము ఈ సంవత్సరపు పరిశ్రమ నీసారి కొంత కార్యకారి యైనది. అనగా ప్రాక్తన విధానముగ కృతార్థుడనైతిని. ఇక పరిశిష్టము కొరకు ప్రయత్నించితిని. దానియందును ఒక సంవత్సరము మునిగి పోయిన పిమ్మట కృతకృత్యుడనైతిని. మహాజనులారా! నేలకు కాలు రాచుకొనుచుండక వేరుగలమా! పోనిండు. ఇపుడేమి గలదు? గడచిన సంవత్సరముల మొదలి అసఫలతా విషయిక లజ్జ విడిపోయినది.

కలయనైన పోయియెరుగని యుక్తికి రెండుమూడు మెట్టు మెట్లు కలసి వచ్చినది. సాతిశాలోద్యోగమునకు "ఇతి శ్రీః" చెప్పితిని. ఇపుడు న్యాయవాది నటనల నేర్చుకొనవలసిన పని ముంగలనకు వచ్చినది. ఎక్కడ అభియోగముల విషయము వినవచ్చునో, ఎక్కడ దావాల వాసన వచ్చునో, అక్కడ అనుభవలాభము కొరకు నామూర్తి ప్రత్యక్షమగుచుండును. అభియోగ మూర్తులగు వారి

వెంట ప్రభుత్వ కూటములకు వెళ్లుచుండును. ఊహా భంగ ప్రశ్నలను శ్రద్ధతో వినుచుండును. "ఊరక" వచ్చును పనిపడు నేని న్యాయవాదకు జరుపునంతవరకు యోగ్యతా సంపాదించుకొంటిని నావంటివారి యెడల కనికరము జూపు నొక యుద్యోగి యోగ్యతా పత్రమును సైత మిచ్చెను. నన్ను గిట్టనివారా యోగ్యతాపత్రి మాతని చరణ సమాశ్రయణ మొనరించి సంపాదించితినని అపవాద గల్పించిరి. అందువలన నష్టమేమి? ప్రయత్నహీనముగా నను కర్యమేది గలదు? శ్రేణీబద్ధము కొరకు ప్రార్థనా పత్ర మంపబడియెను. ప్రభుత్వమువా రంగీకరించిరి. అపుడు నా కభియోగ లాభ చింత గలిగినది. మంగలి కత్తివాని కభ్యాసము చేయుటకు కిరవకు తన తలను చెరచుకొనునా? జ్యోతిశ్శాస్త్రవేత్తల నడిగితిని. మొదటి అభియోగ మెన్నడు తీసుకొనవలయునో వారు తెలిపిరి. ముహూర్తము మంచిదే కాని సమయమున కెవరు నా కభియోగము దెచ్చియిచ్చెదరు? ఎవరును సాహసింపలేదు. ముహూర్తము దాటిపోవునేమో యను భీతి ఒకానొక హృదయుడగు న్యాయవాది ముహూర్త సమయమున కొక అభియోగములో తన పరార్థవాదనా పత్రము [వకాలత్ నామా] తో పాటు నా పేరట యొక పరార్థవాదనా పత్రమునుకూడ న్యాయస్థానమున దప్పగించెను. అభియోగము మా పక్షముననే తీర్పు గాంచెను. అయినను నాకం దెంతమాత్రమును యశోలాభము కలుగలేదు. ఏల? ఇతరుల ఛత్రచ్ఛాయ నున్న నాకు యశోలాభ మెక్కడ? అన్యాయవాది నన్ను తనతోడి పాత్తున నుంచుకొనుటకు సంసిద్ధుడుగనే యుండెను. కాని నే నాతని కంటె నన్నతి ప్రతిభాశాలిగా నెంచుచుంటిని. ఆతని యశస్సుకూడ పుష్కలమై యుండెను. యశస్వు లొండొరు తేజమును సహింపరు. "ఉత్తరరామ చరిత్ర" మందు భవభూతి యథార్థము వ్రాసినాడు.

"శ్లో. న తేజ స్తేజస్వీ ప్రసృతమ పరేషాం ప్రసహతే, సతస్య స్వోభావః ప్రకృతి నియత త్వాదకృతకః, మయూఖై రశాంతం తపతి యదిదేవో దినకరః, కిమాగ్నే యోగ్రావాని కృతఇవ తేజాంసివమతి."

నేను యశస్వినైతే కాకుంటిని, కాని యశస్వినగుటకు మహాత్వాకాంక్ష గలిగియుంటిని. కావున అతని మార్గమునే నేను నడువబోకతిని. ఈ కారణముననే పెద్ద న్యాయవాది కృపవలన లాభము స్వీకరించుట అనుచితమని తలచితిని. నా న్యాయజీవనమందు ఆత్మవిశ్వాసము; ఆత్మ సహాయ్యమును పాలకుల నెక్కువగా నధ్యయన మొనరించితిని. ఇతరుల సాయముగా నిలిచియుండుట లజ్జాకరమని నాకు ప్రతీత మగుచుండెను. ఉపాధ్యాయ జీవనమం దైనైతే నావలన సంగ్రహింపబడిన దో ఆసాహ్యములో న్యాయవాదుల అంగడిని స్థాపింపవలయునని నిశ్చయించితిని. గుఱ్ఱము—బండి మొదలగువాని నుంచుట నా అధికారమునకు మించియున్నదని నా కెరుక. అందుచే నల్లని వస్త్రవర్మము దొడగికొని త్రొక్కుడుబండిమీద న్యాయస్థాన యాత్ర చేసి వచ్చుచుందును. నా ప్రాయశః కాను చెత్తముగ. అతను బాడుగబండిపై న్యాయశాస్త్ర పుస్తకము లుంచుకొని న్యాయస్థానమునకు నా కంటెముందు నపస్థితుడై వేపచెట్టు క్రింద అంగడి పెట్టుచుండును. నేనంతనో న్యాయస్థానమునకేగి న్యాయవాదుల లోనరిలు వాదములు వినుచుందును. అథవా విసుగుగా నున్నపుడు న్యాయవాదుల గదిలోనికేగి కూర్చుండి వార్తాపత్రికలు చదివెదను అథవా కొంచపాత్రమునందు ఎవరి వ్రాసెద, వకీలునై ఒక రూపాయ సెలవు చేసినంతమాత్రమున న్యాయవాదుల గదిలో కూర్చుండుట, నల్లని మంచిని త్రాగుట, "లీడర్" వార్తాపత్రికను చదువుట పంఖ్యద్వ్యజనము వలన గాలి గొనుట, ఇవి ప్రాప్తమగుటచేతను, పనిలేక పడియుండుటను, తన నిరుద్యోగమును రక్షకశాఖకు నివేదించుటయు తప్పినందుకు నేనే ధన్యుడనని యెంచెదను.

"వకీలు"? అని పేరిడుకొనుటయే తడవు—వాది, ప్రతివాదులు దీపమువైకి వచ్చు పతంగములీల నాచుట్టు మూగికొనియెదరని తలచుచుంటిని కాని రెండుమూడు నెలలలో నా భ్రమయంతయు నశ్చేయమై పోయినది.

అంతియేకాక ఆశనవసన ప్రశ్న ఉపస్థితమై పోయినది పట్టెడుపురుగు చల్లనినీరు, విద్యుద్వ్యజనములు నా వికార ముగ నుండెను. నా బుద్ధిబలము నాకు పూర్ణమైన సహస్ర కము గలదు. కాని చేయగలదేమి! ప్రతి పంక్తిని మనే కులు న్యాయవాదులు సిద్ధముగనున్నారు. ఆ రీయే కా ని ఒక స్థలమైనను రిక్తమగుటలేదు. న్యాయవాది ఉప కారి వేతనము తీసుకొనడు. అంతవరకు నిశ్చయమే. అందుచే వయోధర్మ మనుసరించి తామైతాము పనిగి వృ త్తి చాలించుకొనినగాని స్థలము రిక్తమగును అథవా వీరెండు శతాబ్దములయందో పనిచేసినవారి స్థలము రిక్తమ య్యెనో వారి స్థానమున వారి కుమారులు మనుమలు ఒక రికి పదుగురి లెక్క వెంట ప్రవేశింతురు. ఈ కఠిన విష యములన్నిటిని తెలిసియు నా ఆత్మవిశ్వాసము నా కత్తర మీయలేదు. సింహమైన శిశువును పట్టుట కొంత యుద్యోగ మొనరింప వలయునుకదా యని నేను చివర కు విచారించితిని. నేనేల యుద్యోగము చేయకూడదు? 'యత్నే కృతే యదిన సిద్ధ్యతి కోత్రదోషః?'

నేను నా లేఖకుని అన్నివిధముల నుత్తేజితునిగా నొనరించితిని. ఇప్పటినుండే నొక విషయము చెప్పి చెప్పుట ఆవశ్యకమని తలచెదను. నా లేఖకుడు నావంటి సజ్జనుడు. పాపము! ప్రాతఃకాలమున వచ్చి, చావడిగదిని శుద్ధముగా నూడ్చివేయును. అభియోగ ప్రదాతలైతే అభావముకదా! అస్థానమంత నా సంతానము ను కూర్చుండబెట్టుకొని చదువు చెప్పుటకు దొరకొనును. కాని నేను ప్రాతఃకాలమున చదువుజెప్పుట మాన్పించి సాయంకాలమున నియమించితిని. ఉదయకాలమున నా లేఖకుని తోలించి గ్రామమునందలి అభియోగిక జీవ నుల నిద్దరను చుట్టుప్రక్కలయందు కొంచెము కలిసియు న్నవారిని పిలిపించుచుండును. వరు ప్రాతఃకాలమే నా యొద్దకు వచ్చి అభియోగపుచర్చ జరుపుచుందురు. ఆస మయమున నేను నా చావడిగది కిటికీలను ద్వారములను పూర్తిగా తెరచియుంచెదను. ఏలయనగా యాతాయాత జనమునకు నా గదియందలి మేజాబల్లపై నున్న న్యాయ శాస్త్ర గ్రంథముల యుద్దియు, నాతో ప్రసంగించుచున్న స్వతంత్రమార్కి యోగ ప్రదాతలును ధారాళముగా కానరావ చ్చియు నా ప్రజ్ఞ వెల్లడికాకలయును.

అమిత్రులలో నొక దుర్జనుడు సాయంకాలము వట్టు నటులు పట్టణములో దిరిగి వచ్చుచుండువాడు. అట్లుచేయు టచే మరచి తప్పి యెవరయిన అభియోగార్థిచే జిక్కు నేమో యని అతని యాశ. ఎంతచేసినను ఇటువలె చేయు టకొరకు అభియోగిక జీవులకై సెలవు చేయుచుండు సొమ్ములో చతుర్థాంశమైనను రాబడితేదు. సఫలతయు ను నా యెడల సత్కృపాతము చూపలేదు. చూపియుండిన చో నా యుద్యోగమువలన నేను పట్టణమున పెద్ద ఖ్యా తిగాంచి యుందును.

'సదరె హె ఈశ్వర! నను పేదలోని పురుగునకై నా భాగ్యమెత్తుకొను'' నని పెద్దల నిర్వచనము. మహా త్మాగాంధీ యొక్క అసహాయోగ వాయువు వుస్తుట్లుండి రివ్వున వీచినది. అనేకులు న్యాయవాదులు వృత్తి మాను కొనిరి. 'నా చిన్నతనమునుండి నా హృదయమునం దిల్లుకట్టుకొని యున్న దేశసేవా ప్రభావము ననుసరిం చి యిప్పటినుండే నీ వృత్తిని మానుకొనవలయునా. లేక ఇన్నాళ్లకు ఆవిర్భవించిన స్వర్ణమయమగు నవసరమున యేదో కొంత నా యుదరపూరణ గావించుకొనుటకు సా ధన మొనరింపవలయునా?'' అను సమస్యనా కొరకును ఉపస్థితమైనది. అదిగాక ఈ స్వర్ణమయమగు నవసరము నా కిడుచుకొనుట భాగ్యముగాడల కృతఘ్నత యొనర్చిన ట్లని నేను తీర్మానించుకొంటిని.

అసహాయోగ దినములలో న్యాయవాదు లెట్లు తగ్గిపోయిరో అభియోగముల సంఖ్య కొంతవరకు తగ్గిపో యెను. అయినను ఎన్నినాళ్లు ఈ అసహాయోగుల హరి చెలించెనో కొంచెమో గొప్పయో నాబహుయియు ఒలిం చెను. కాని భాగ్యమెంతో కాలము కొల్లయ మాయలే రు. కొలది దినములలోనె న్యాయవాదులు నవతము స్థాన ములయందు తిరిగి నమసలు కొల్చిరి అస్యుక్తికములు నందు పోదొడగెను. నిరుద్యోగకాలమునందు లెక్కకు సం భవించిన నష్టమును పూర్తి చేసుకొనుటకు భూతముల బ్రతిం బు ధనార్జనకు గడంగిరి. ఈ కఠినమగు అహోమహా మిక

స్పర్ధలో నా పాదము తెగిరిపోవునట్లైను. నా మనస్సు డోలాయమానమయ్యెను. విరుద్ధపక్షసంక్షేమ ప్రతిస్పర్ధమునం దెప్పుడైన తలనొడ్డితిని. ఎప్పుడైన భాగ్యదర్శక పత్రముల కొనుచు రూపాయలంపితిని. ఎప్పుడైన భాగ్యోదయ యోగమును దెలిసికొనుటకు అదృష్టచక్రలను వెదకితిని. ఇంతటి పరామర్శ మేలనన లక్ష్మీదేవి కృపాపాత్రుడ నగుటకు రాజమార్గ మేదియు దొరకకుండెను. పరామర్శించిన పిమ్మట కూడ లభించలేదు. ఇట్టి సందిగ్ధకాలమందు నా మిత్రుడొకడు నాతో వక్కాణించెను "వ్యాపారే వసతే లక్ష్మీ" అని

మొదటినుండియు నేను దేశభక్తుడను శ్రద్ధాళువును అందుచే నాకు ప్రతిసంస్కృతి శబ్దము వేదవాక్యప్రభావము గలదిగా దోచుచుండును. ఇంకేమి? నేను వ్యాపారచింతలో మునిగిపోయితిని. ఆ భాగ్యశాలియైన నా ప్రక్కయింట నొక వైద్యరాజు నివసించు చుండెను. అతడు దేశీయౌషధ ప్రచార మొనరించినచో దేశహితమును, ధనోపార్జనమును జరుగునని చెప్పెను. "పాలనమ్మిట, పరమాత్మ దర్శన మగుట." "ఏకక్రియాద్వ్యర్థకరీ"

అని నాకు మనస్కరించెను. ఒకరిద్దరు మిత్రులు కూడ నాకు నూరిపోసిరి. వారేమి చెప్పెదరనగి:— "దేశీయౌషధముల వలననే వాస్తవముగా రసాయనములు సిద్ధములగుచున్నవి. పుటములు వేయుటచే సువర్ణము భస్మమగును. సద్వైద్యులు భస్మమును రసవాద బలముచే స్వర్ణము చేసెదరు. పిచ్చివాడైనను స్వర్ణమును భస్మము చేయగలడు. ప్రతి వైద్యుడు భస్మమునుండి బంగారము చేసుకొనజాలును."

నాకే పూర్వమునుండి నమ్మక ముండెను. అందుపై మిత్రులు హితోపదేశ మొనరించిరి. వైద్యుడింటి ప్రక్కనేయుండె. ఇక ఆలస్యమేల! "లోకహిత-ఔషధాలయ" మను పేరిట మునాటి యెరగిన ఔషధాలయము స్థాపితమైపోయెను. ఇంతలో ఒక పక్షము దినము లొరకు నేను పట్టణమునకు — బంధువులయింటి శుభకార్యముజూచ వెళ్లవలసి వచ్చెను. నేను లేని సమయమున నా మిత్రుడగు వైద్యరాజు నా పేరుమీద అనేకానేక ఔషధములకు సంబంధించిన విజ్ఞాపనా పత్రములను ప్రకటించెను. నేనేదియో లోకహితముతో పాటు తనకును హితమాచరించు చుంటినని వైద్యరాజు తలంచు చున్నాడు. ఇక నా విషయమందనో "పరస్య భ్రాతృ స్నేహమునకంటె నగ్ని ద్వేషము మంచిది" అనునట్లున్నది. మా వైద్యరాజు ఏ ప్రమాణ వాక్యమునో సార్థకము చేయుటకు గాను యమరాజ సహోదరుడయ్యెను.

నేను పట్టణమునుండి వచ్చిన పిమ్మట రెండవ నాడు న్యాయాధిపతి నన్ను పిలువ నంపెను. నేను వెళ్లితిని. ఆదర సత్కారము నొనరించి కూర్చుండ జేసెను. ప్రసంగము ప్రారంభ మయ్యెను. ప్రసంగ సందర్భమున న్యాయాధిపతి దేశీయౌషధముల ప్రశంస ప్రారంభించెను. నాకును దేశీయౌషధములను గురించిన అనుభవము పూర్ణము గాగలదు. కావున నేను డాక్టర్ పి. సి. రాయిగారి హైందవ రసాయన శాస్త్రమును "విజ్ఞాన చంద్రికా గ్రంథమాల"వారి రసాయన శాస్త్రమును ప్రమాణములను గాగైకొని, చక్కగ నుపన్యసించితిని. న్యాయాధిపతి నా ఔషధాలయము, దానియందలి ఔషధములను గురించి శ్లాఘింప దొడగెను. మాటలలో— "మీ జీవనవటిక గుణము త్యద్భుతము, అది మా ప్రధాన లేఖకుని తల్లిప్రాణములను క్షణములో స్వర్గ పరచినవి" అనియును ఆత్మ ఖ్యాతియొక్క మాయావాగురలతి దుర్భేద్యములు. వానినుండి విముక్తులగుట కఠినము. ఆ యాత్మఖ్యాతి మాయావాగురలో జిక్కి నేనంటిని— "నిశ్చయము— నా ఔషధాలయము పనిచేసి సంసారమున ఖ్యాతిగాంచి చూపట్టును. ఇంతియగాక నా జీవనము యొక్క ఏకమాత్రోద్దేశ్యము దేశీయౌషధోద్ధరణమే" అని న్యాయాధిపతి ఈ వాక్యముల నన్నిటిని విని వ్రాసికొనియెను. కొలదిదినములు గడచెను. న్యాయస్థానమునుండి యొక్క పత్రము వచ్చినది. దానియందిట్లు వ్రాసియున్నది— "ఒక సంవత్సరము కొరకు న్యాయవాద పదవి మీ నుండి తొలగింప బడినది. ఈ అవధిలో న్యాయవాదనము వలన లోకహిత మొనరింప వచ్చునో లేక ఔషధాలయము వలననో మీరు విచారిం

ముకొన వచ్చును.” ఎట్లయినను న్యాయవాద వృత్తిలో నధిక లాభము లేదు—లేకున్నను నిరోధము అయ్యేవను నపవాదము తొలగించుకొను నుద్దేశ్యముతో నున్నతి న్యాయస్థానము నకు వెళ్లితిని కాని లాభము లేదు. “న్యాయాధిపతిగారు చాలువంత కనికరించెనని బదులు దొరకినది. న్యాయవాద మొక సంవత్సరము కొరకు చేయి విడిచి పోయినది, ఔషధముల ద్వార దినకృత్యము గడపుచుండ వలయునా, లేక దానిని విడువ వలయునా యను సమస్య వచ్చి ముందు నిలిచినది. ఔషధములనుండియును ఆర్థిక లాభమేమియు లేకుండెను; పిల్లల కేదయిన చూర్ణము కావలసి వచ్చినచో నిర్మూల్యముగ లభించును—ఇంట నెవరికయిన జబ్బువచ్చినచో నిర్మూల్యముగా చికిత్స జరుగును. అంతియే లాభము ఏతన్మాత్ర లాభము కొరకు “న్యాయవాద సహవాసము లభ్యముగు చల్లనిగాలి, స్వచ్ఛోదకమును విడచుకొనుట నాకు మనస్కరించుటలేదు నిషేధింపబడి న్యాయవాదుల గదికి పోవుట అపమానజనకము. అందుకు విచారించి విచారించి నేనిపుడీ “సత్యమండలి” లో సభ్యుడనైతిని. ఈ మండలి వంటి సహృదయ మండలి యిక లేదని చెప్పవచ్చును. నా పనిలేని సమయమున నాకు స్వాగత మిచ్చినది—శరణ్యమైనది ఇక్కడి ప్రసంగమంతయు నిశ్చింతా దేవతాక మైనది. ఈ మండలిలో చేరిన పిమ్మట నాకమిత విశ్రాంతి చిక్కినది. న్యాయవాదన పత్రముపై సంతకము పెట్టమని నన్నెవరు సుఖనిద్ర నుండి లేపరు—నాకు న్యాయస్థానమునకు తురంత వేగ వలయునను తొందరలేదు.

ఈ “సత్యమండలి”కి జయమగుఁగాక! ఇది నా పనిలేని సమయమును నిశ్చింతగా గడపినది. మరల నేను న్యాయవాది వృత్తిని స్వీకరించుట కొక నెలదినముల వ్యవధిక లదు. అయినను నేనీమండలి సభ్యతను విడువజాలను. ఏలయన నా దుర్దశా సమయమున చాల సాయమొనరించినది. ఈ సభ్యత కొరకు నన్నెవరు నిరోధింపరు. పనిలేని న్యాయవాదుల కొరకీ మండలి సభ్యత చాల మంచిది. అయితే— ఇది “తిను”. మని యొక తొబ్బైముక్క నియ్యదు: అయినను లాగికొనదుగూడ అధికారులగు వారికిఁ దప్ప ఈ మండలి యునికి ఇతరులకు గోపనీయముగా నుంచుట సౌభాగ్యమయ్యెను గోప్యముగా నుంచకున్నచో అంతకంత గానున్నను సగము న్యాయవాది సంఘము ఈమండలిపై విరచుకొని పడుచుండెడిది అప్పుడీ మండలి చట్టముల యొక్కయు, దృష్టాంతముల యొక్క దుర్గంధముచే మండలి యందలి వాయుమండలి చెడిపోయి యుండెడిది. అధికారు లనగా నీక్రింద వ్రాయబడిన సుగుణము లెవరి యందుండునో వారే యీమండలిలో ప్రవేశింపజాలిన వారు. ఈమండలి కధికారులుగాఁ గోరినవారీ సుగుణములను శ్రద్ధతో నభ్యసింప వలయును.

(౧) దుఃఖము కలవాఁడు కావలయును. కాని రోదన మొనరింపరాదు ఒక వేళ యేడ్చినను నవ్వుటలో గల ఆనందమును పొందవలయును.

(౨) తాను దప్ప ప్రపంచమందలి జనులందరు మూర్ఖులని తలంపవలయును. ధనమును సంపాదించుకొను కౌశలమును మూర్ఖత అనిగాని చివరకు ధూర్తతయని గాని చెప్పవలయును.

(౩) ఉపవాసములతో జచ్చుచుండవలయును కాని స్వాభిమానముచే భిక్ష కొరకు చేయిజాప కూడదు. ఒకవేళ చాచవలసి వచ్చెనేని దాత యెదుట సింహగర్జనా నరించుడ వలయునే గాని దీనత్వము కూడదు.

(౪) ధనికుఁడు కావలయును కాని కాలుచేయి కదల్పకుండ సువర్ణ రజితమును కుప్పతెప్పలుగా నుండవలయును—మఱియు, అధనమునకు సంబంధించిన లెక్కల నుంచుటలో తలనొప్పి గలిగి యుండవలయును.

(౫) విద్వాంసుడు కావలయును—కాని ఆదర సత్కారముల బొందువాడుగా నుండరాదు. అతడే విశ్వవిద్యాలయమున పరీక్షకుడుగా నుండరాదు; అతని పుస్తకములే పాఠశాలయందే తరగతికిని పఠనీయములుగా మాత్రముండగూడదు.

(౬) ఉద్యోగము పోయినవారు గాని, పోవున్నవారు కాని కావలయును. కాని వారికి ముందెన్నటికిని ఉద్యోగము దొరకదను నిరాశగల వారుగా నుండవలయును.

(౭) రోగి కావలయును, కాని శయ్యాసేవి కాగూడదు ఆసన్న మృత్యువు కాగూడదు, కాని జీవింపను నాశయు నుండగూడదు.

(౮) ఇంటి పనుల చేసుకొననివాడు గావలయును, కాని ఎవరి ప్రేమ పాశములకుందును లగ్నము కాకూడదు. అయినను దానికి తోడుగా చతురంగము సొగటాలు మున్నగువాని బాగుగ నాడనేర్చి యుండవలయును.

(౯) వైజ్ఞానికగవేషణ మొనరించువాడుగా నుండవలయును కాని అది భారతవర్ష శిక్షా విభాగమునకు మాత్రము సంబంధించి యుండగూడదు.

(౧౦) మాటకారి గావలయును, కాని ధనార్జన మొనరింపజాలిన ప్రసంగము అసభ్యమని తలంచువాడుగా నుండవలయును.